జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో **విలేకరులు**గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



జాతీయ తెలుగు దినపత్రిక





# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి




## పార్టీలకు అతీతంగా
# అభివృద్ధి పనులు


7 లో..


-15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి): పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్%డ%మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

- వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి
- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి
- ప్రాజెక్టులు, పరిసర ప్రాంతాల్లో అధికారులు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




వివరాలు 8లో...


# వణికించిన మొంథా..



- తుఫాన్‌తో నేలకొరిగిన వరి పైరు - గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- పంట పొలాల్లోనే తడిచి ముద్దయిన పత్తి





కరీంనగర్‌బ్యూరో : అక్టోబరు 29: మొంథా తుఫాన్ నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలను వణికించింది. జిల్లాలో కూడా మోస్తరు వర్షం కురిసింది. పొట్టకొచ్చిన వరి నేలకొరగగా బర్రెలు, మేకలు, గొర్రెలు మృత్యువాత పడ్డాయి. పలుచోట్ల ఇళ్లు కూలాయి, కాజ్‌వేలు కోతకు గురయ్యాయి. మంగళ వారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వర కు ఎడతెరిపి లేకుండా కురిసిన వాన కారణంగా జిల్లాలో పంట నష్టం భారీగా జరిగింది. పత్తి తీసే సమయంలో తుఫాన్ రావడంతో చేనుపైనే పత్తి మొలకెత్తి రైతులకు తీవ్రనష్టాన్ని మిగిల్చింది. మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలోని పలు గ్రామాలకు రవాణా వ్యవ స్థ స్తంభించిపోయింది. 40కి పైగా గొర్రెలు మృతి చెందాయి. ఇంటి మట్టి మిద్దె కూలిపోయి ఇద్దరు గాయాపడ్డారు. భారీ వర్షాల కారణంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్**



**చొప్పదండి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** అల్పపీడన తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల వల్ల చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం పోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు. ధాన్యంపై పూర్తిగా కవర్లు కప్పి తడవకుండా జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. ధాన్యం బస్తాలు స్టోరేజ్ లో నిల్వ చేసుకోవాలన్నారు. మార్కెట్ అధికారులు, సిబ్బందితో కలిసి మార్కెట్లో పరిస్థితిని పర్యవేక్షించారు.

# కనకదుర్గ రైస్ మిల్ లో ఘోర ప్రమాదం



**సుల్తానాబాద్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** కట్నపల్లి శివారులోని కనకదుర్గ రైస్ మిల్లు లో ఘోర ప్రమాదం జరిగింది. మిల్లో పనిచేస్తున్న సమయంలో బాయిలర్ అకస్మాత్తుగా పేలిపోవడంతో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని రైస్ మిల్ యాజమాన్యం తక్షణమే కరీంనగర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఒకరికి విషమంగా మరొకరు గాయాలతో చికిత్స పొందుతున్నారు ఘటన స్థలాన్ని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ లు శ్రావణ్ కుమార్ అశోక్ రెడ్డి తోపాటు రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):**"మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# "రైతు ఉత్పత్తిదారుల సంస్థ" ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చొప్పదండి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో "రైతు ఉత్పత్తిదారుల సంస్థ" ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సంస్థ చైర్మన్ రూపురెడ్డిస్త్రైలాబ్‌సత్యనారాయణరెడ్డిబుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తిదారుల సంస్థ గ్రామ మహిళా రైతులతో 2019లో ఏర్పడిందని చెప్పారు. నాబార్డు సహకారంతో సంస్థను ప్రారంభించినట్లు, గత కొన్ని సంవత్సరాలుగా వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఉప్పు కర్నాకర్, కోలాపూరి హనుమంతు, వెల్మ రఘుపతి రెడ్డి ,పొడిసెట్టి భద్రయ్య, బిసవేని రాజశేఖర్ గౌడ్, మహిళా రైతు మునిగాల



వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అసభ్య ప్రవర్తన కేసులో వ్యక్తి రిమాండ్

**- వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్**

**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** వేములవాడ దేవస్థానం సమీపంలో ఓ మహిళతనపై అసభ్యకరమైన సైగలు చేశాడని పోలీస్ స్టేషన్‌లోఇచ్చినపిర్యాదు మేరకు నిందితుడు వెల్దండి సదానందంను పట్టుకొని బుధవారం రిమాండ్ చేసినట్లు పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ సార్వజనిక ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే మహిళలు వెంటనే డయల్



100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇలాంటి సంఘటనలపై మహిళలు ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. మహిళలపై జరిగే ఆకృత్యాలపై పోలీస్ శాఖ సత్వరమే స్పందించి, నిందితులపై చర్యలు తీసుకోవడంలో ముందుంటుందని పేర్కొన్నారు.

# భాజపా మండల అధ్యక్షుడు కోడి రమేష్ ఆధ్వర్యంలో భాజపా సమావేశం

**గంభీరావుపేట అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు బుధవారం గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ 2025 సంవత్సరం భారత ఉక్కు మనిషి మరియు జాతీయ ఐక్యతకు నాయకత్వం వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి యొక్క చారిత్రాత్మకతను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించబడే ఈనెల 31 అక్టోబర్ న సర్దార్ 150 యూనిటీ మార్చ్ ను మరియు సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడానికి గంభీరావుపేట మండల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా



అధ్యక్షులు వజిత్ హుస్సేన్ మండల ఉపాధ్యక్షులు మోహన్ బిద్ది నర్సింలు కార్యదర్శి మహేష్ యాదవ్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు శ్రీనివాస్ చారి స్వామి భాస్కర్ నాయక్ స్వామి రాజేష్ నవీన్ హరీష్ దేవరాజు నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**-పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి**

**-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం**

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 29,ప్రజాజ్యోతి:** పోలీసుఅమరవీరులసంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోగల అస్త్ర కన్వెన్షన్ హాలులో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌస్ అలం తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్థం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను భగస్వామ్యులనుచేస్తూపలుకార్యక్రమాలనునిర్వహిస్తున్నామన్నారు . దీని ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడుతుందన్నారు.తలసీమియా బాధితులకు ఎంతో అవసరమన్నారు.సామజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా 160



యూనిట్లను సేకరించామని సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్ కు అందజేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు,ఏసీపీలువెంకటస్వామి,విజయకుమార్, యాదగిరిస్వామి,ప్రభుత్వఆసుపత్రిసూపరింటెండెంట్,వీరారెడ్డి,వివిధ పలు సంస్థలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ఎండి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

**తిమ్మాపూర్ అక్టోబర్ 29 ( ప్రజాజ్యోతి ):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని లోయర్ మానేరు డ్యాం గేట్లుఎత్తి నాలుగువేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన ఎస్సారెస్పీ అధికారులు . ఎగువప్రాంతంలోకురుస్తున్నవానలకుప్రాజెక్టుకుఇన్ఫ్లో పెరగడంతో డ్యామ్ పూర్తిస్థాయిలో నిండడంతో ఎస్ ఆర్ ఎస్ పి అధికారులు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.నది పరివాహక ప్రాంత ప్రజలు గొర్రెల కాపరులు రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



# కరీంనగర్ టవర్ సర్కిల్ లో అగ్ని ప్రమాదం

**-రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధం-రూ.50 నుంచి 70 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా**



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 29,ప్రజాజ్యోతి:**

కరీంనగర్ టవర్ సర్కిల్ లోని ఓ బట్టల దుకాణం సముదాయంలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది,రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధం కావడంతో సుమారు రూ.50 నుంచి 70 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు, ఈ సందర్భంగా డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. టవర్ సర్కిల్ లోని ఓ బట్టల దుకాణం ఉదయం 6 గంటలకు అగ్ని చెలరేగడంతో బట్టల దుకాణం పై ఉన్న కెనాన్ ఫోటో కెమెరా విడిభాగాల దుకాణంలో కూడా మంటలు చెలరేగాయి,దీంతో రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధమైనట్లు ఆయన తెలిపారు,అగ్నిమాపక సిబ్బంది ముందు జాగ్రత్తతో వ్యవహరించడం వెను ప్రమాదం తప్పింది దాదాపు కోట్ల రూపాయల్లో ఆస్తులను కాపాడినట్లుపేర్కొన్నారు, ప్రాణాలను కాపాడుకుంటూ ముందుకు దూసుకెళ్లే అగ్నిమాపక శాఖ ఎప్పుడు ప్రజలను ప్రజల ఆస్తులను కాపాడడంలో ముందుంటుందని ఆయన అన్నారు,అయితే ఈ అగ్ని చెలరేగడం అనేది ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు, దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తదుపరి విచారణకు కరీంనగర్ టూ టౌన్ పోలీసులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు,పోలీసు విచారణ అనంతరం దీనిపై సమగ్ర నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారుఅయితే ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ కాల్ ఆలస్యంగా రావడం గమనించినట్లుగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీని ప్రజలకు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సంబంధించిన ఫోన్ నెంబర్లు తెలియకపోవడం చాలా విచారకరమని ఆయన అన్నారు,ఇకముందు ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు ఈ 101 .2243399 .8712699140 .8712699141. 8712699143 నంబర్లకు ఫోన్ చేయవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు,తక్షణమే స్పందిస్తామని ఆయన తెలిపారు ఒక్క నిమిషం కూడా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన విచారం వ్యక్తం చేశారు,




# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ సర్టిఫికేట్ల ప్రధానం



**కరీంనగర్ టౌన్,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**

డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన ఉచిత "కుట్టు శిక్షణా కార్యక్రమం" విజయవంతంగా పూర్తయింది.కుట్టు శిక్షణ పూర్తి చేసిన రెండు బ్యాచ్‌లలో మొత్తం 38 మంది మహిళలకు బుధవారం ఎన్ ఏ సి సెంటర్ లో సర్టిఫికేట్లను డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. బి.ఎన్. రావు అందజేశారు. ఈ సందర్భంగా డా. బి.ఎన్. రావు మాట్లాడుతూ "ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా శక్తిని మరింత ప్రోత్సహించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో న్యాక్ సంస్థతో కలిసి మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కల్పించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా మహిళలు సొంతంగా ఉపాధి అవకాశాలు పొందగలగడం ఒక గొప్ప ముందడుగని, డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారం ఎంతో ప్రశంసనీయమనిఇలాంటికార్యక్రమాలుసమాజాభివృద్ధికిదోహదం చేస్తాయనిపేర్కొన్నారు.కార్యక్రమంలో డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సెక్రటరీ ఝాన్సీ, డా. శ్రీనాథ్ చట్ల, ఏ . ఎం.డి. అలీమ్ గంగ,రమేష్ అసిస్టెంట్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీవన్ లో స్ట్రక్చర్ సమావేశం

**గోదావరిఖని , అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) :**సింగరేణి యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి గుర్తింపు సంఘం జిఎం కమిటీ ప్రతినిధులు హాజరై వివిధ సమస్యలపై చర్చించారు.5ఇంక్లైన్ ఏరియాలో ఉన్న సింగరేణి కమ్యూనిటీ హాల్ గత కొంతకాలంగా ఖాళీగా ఉంటుందని,కమ్యూనిటీ హాల్ కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని,లేకపోతే కొంత మంది రాజకీయ నాయకులు ఆక్ర్యపై చేసుకునే అవకాశం ఉందన్నారు.జెడికె 11 ఇంక్లైన్ కార్మికులు డ్యూటీకి వెళుతున్న దారిలో వర్షాల కారణంగా ఆ దారి మొత్తం బురుదమయమైందని,దీంతో కార్మికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని,వెంటనే సి సి రోడ్డు వేయాలని,పవర్ హౌస్ కాలనీ,జి.యం కాలనీ,గాంధీనగర్ కాలనీలలో చెత్త రోడ్లమీద పోస్తున్నారని,చెత్తకుండీలు పగిలిపోమాయని,డంప్ యాడ్ లో ఉన్న పెద్దకుండీలు కట్టివ్వాలని,చెత్త బయటకు రాకుండా ఉండేవిధంగా ఉండాలని,యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు 190 మస్టర్లు మూడు సంవత్సరాలలో ఏదో ఒక సంవత్సరంలో ఉండాలని,యాక్టింగ్ చేస్తున్న బిసి కులాలకు చెందిన కార్మికులకు మూడు సంవత్సరాలలో 150 యాక్టింగ్ మస్టర్లను 100 యాక్టింగ్ మస్టర్లకు తగ్గించాలని,ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన వారికి 3సంవత్సరాలలో కలిపి కనీసం 75యాక్టింగ్ మాస్టర్లను 60యాక్టింగ్ మస్టర్లకు తగ్గించాలని,ఆర్జీ1లో ఉన్న క్వార్టర్లపై కరెంటు సర్వీస్ కేబుల్ పోల్ నుండి క్వార్టర్లకు ఇస్తున్నారని,కేబుల్ క్వార్టర్ల పై ఉన్నందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ప్రతి క్వార్టర్ పై కరెంట్ కేబుల్స్ ఇనుప రాడ్ తో పిల్లర్ వేసి పైకి లేపాలని,జిడికె 2 అండ్ 2ఏ ఇంక్లైన్ గనికి వెళ్ళే మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు పరిష్కారం అయ్యాయని,మరికొన్ని పరిష్కారం జరగాల్సి ఉందని,అన్నింటికి సానుకుల వాతావరణంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,యస్ ఓ టు జియం చంద్రశేఖర్,ఏరియా ఇంజనీర్ రామ్మోహన్,ఏజంట్ చిలుక శ్రీనివాస్,యల్ రమేష్,ఒసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎజియం ఐఇడి ఆంజనేయులు,అధికారులు బీమా,జితేందర్ సింగ్,వరప్రసాద్ ధన లక్ష్మి భాయి,పైడిశ్వర్,సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్,హన్మంత రావు,వీరారెడ్డి,ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను,మాదన మహేష్,వెంకట రెడ్డి,సిద్ధమల్ల రాజు,విజయ లక్ష్మి,మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



# అతిత్వరలో బేగంపేట ఐకెపి విద్యుత్ పనులు పూర్తి

**- విద్యుత్ ఏఈ మహేందర్ రెడ్డి**

**రామగిరి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) :**

బేగంపేటలో నిర్మాణంలో ఉన్న నూతన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి విద్యుత్ సరఫరా పనులు వేగంగా జరుగుతున్నాయని రామగిరి విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆయన బుధవారం ఐకెపి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు లెవెన్ కేవీ స్తంభాలు, ఆరు ఎల్టీ స్తంభాల ద్వారా విద్యుత్ సరఫరా కల్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రామగిరి మండల విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.




# వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న 1962 సంచార పశు వైద్యశాల సిబ్బంది




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో 2017 సెప్టెంబర్ న ప్రారంభమైన పశు సంచార వైద్య సేవలు మొత్తం 100 వెహికల్స్ పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాయి ప్రతి నియోజకవర్గానికి ఒక వెహికల్ చొప్పున1962 పశు సంచార వైద్య వాహనాన్ని నడిపిస్తున్నాయి ఈ సేవలు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు కొన్ని వేల మూగజీవాల ప్రాణాలు కాపాడగలిగారు కానీ గత కొన్ని నెలలగా సిబ్బందికి జీతాలు లేక కుటుంబ పోషణ కూడా ఇబ్బంది పడుతున్నారు 2017 నుంచి ఇప్పటివరకు వేతనాలు పెరగడం లేదు ఇంక్రూమెంట్లు ఇవ్వలేదు యజమాన్యాన్ని అడుగుతే ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశు సంచార వైద్య సేవల నిధులు విడుదల చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ

**తిమ్మాపూర్ అక్టోబర్ 29 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా గుండ్లపల్లి సాయి గార్డెన్ లో బుధవారం దొమ్మటి మల్లయ్య రెండవ కుమార్తె దివ్య నవీన్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మానకొండూర్ ఎమ్మెల్యే పర్సనల్ పిఏ మురళీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ,కొంకటి గణేష్ దొమ్మటి బాబు,తదితరులు పాల్గొన్నారు.



# ఏకపక్షంగా కమిటీ వేయడం విడ్డురం ఆలయం పై రాజకీయాలా

## బీఆర్ఎస్ నేత పొన్నం అనిల్ గౌడ్



**తిమ్మాపూర్ అక్టోబర్ 29 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ మాట్లాడుతూ అధికారం ఉందని కాంగ్రెస్ నాయకులు బడిలో గుడిలోనూ రాజకీయాలు చేస్తున్నారనీ బీఆర్ఎస్ నేత. మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ విమర్శించారు. మన్నెంపల్లి గ్రామంలోని పురాతన శివాలయానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఏకపక్షంగా కమిటీని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేవుడు ఎవరు ఒకరికి సొంతం కాదని పేర్కొన్నారు. గ్రామంలోని ఆలయాలకు ఏండ్లుగా అన్ని వర్గాల ప్రజలు, కుల సంఘాలు కలిసి ప్రజా ఎన్నికల ద్వారా నిర్వాహక కమిటీలను ఏర్పాటు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ఆనవాయితీకి భిన్నంగా ఈ సారి గ్రామస్తులతో ఎలాంటి సంప్రదింపు లేకుండా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి, తమ పార్టీకి చెందినవారినే చైర్మన్, డైరెక్టర్లుగా నియమించడం వారి అహంకారానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఆలయ వ్యవహారాలను రాజకీయ లాభం కోసం ఉపయోగించడమంటే సిగ్గుచేటు అని పేర్కొన్నారు. అధికార అహంకారంతో గ్రామంలో విభేదాలు రేకెత్తించడానికి ప్రయత్నించకూడదని హెచ్చరించారు. కమిటీని వెంటనే రద్దు చేసి, ఎప్పటిలాగే గ్రామ ప్రజల అంగీకారంతోనే కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు కాంగ్రెస్ ను వెంటాడతాయని హెచ్చరించారు.

# విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

## విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు



**ధర్మారం,అక్టోబర్29 (ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించివిద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్లు అనిత,మల్లేష్ లు సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుకున్నారు.విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు,పండ్లు,కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.జెంక్ ఫుడ్ మానేయాలని అన్నారు. అలాగే చిన్న పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాదముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు.బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి మిటమిన్ మాత్రలు అందించారు.రక్తహీనత గల విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,రాష్ట్రీయ బాల స్వాస్త్య డాక్టర్లు అనిత,మల్లేష్,ఏ.ఏన్.ఏం సఫియా,ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సిరిపురం సునిల్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,విద్యావాలంటీర్లు అరుణశ్రీ,స్రవంతి,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ భూతం

## డబ్బులు పోగొట్టుకొని దొంగగా మారిన యువకుడు

## ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనానికి పాల్పడి పట్టివేత

## రూ.12 లక్షల విలువగల బంగారం,సొత్తు స్వాధీనం

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 29,ప్రజాజ్యోతి:** ఆన్లైన్ బెట్టింగులు ఆడి అప్పులపాలైన ఓ యువకుడు దొంగగా మారి చివరకు కటకటాల పాలయ్యాడు,ఈ సంఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్,సిఐ నిరంజన్ రెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు,కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని రెవెన్యూ కాలనీకి చెందిన మహమ్మద్ ముస్తాక్ కోదాడ దగ్గరలోని మేళ్లచెరువు వద్ద బాయిలర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు,ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీకి అలవాటుపడి అప్పులపాలయ్యాడు.అప్పులు తీర్చడానికి డబ్బుల కోసం తాళం వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు,ఇటీవల ఫిబ్రవరి,జూన్ నెలలలో అదే రెవెన్యూ కాలనిలోని ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం చేసి రూ.12 లక్షల విలువ గల బంగారాన్ని దోచుకున్నాడు,కేసు నమోదు చేసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు దొంగతనాలపై దృష్టి పెట్టారు,బుధవారం పోలీసు తనిఖీల్లో మహమ్మద్ ముస్తాక్ ను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించటంతో విషయాలు బయటకు వచ్చాయి,నిందితుడి నుంచి 91 గ్రాముల బంగారం దాని విలువ సుమారు రూ.12 లక్షల విలువగల బంగారం, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు, నిందితున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ ఏ.నిరంజన్ రెడ్డి,సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్,ఎస్సై లక్ష్మారెడ్డి,సిసిఎస్ హెచ్ సి ఎండి హసనోద్దీన్,పిసి ఎన్.శేఖర్,పిసి ఎండి ఖలీఫా, రూరల్ హెచ్సి శ్రీరాములు,పిసి సల్మాన్ లను సిపి గౌష్ ఆలం,ఏసిపి విజయ్ కుమార్ అభినందించి రివార్డులు అందజేశారు.



# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ పుట్టినరోజు వేడుకలు

**కోనరావుపేట: అక్టోబర్.29(ప్రజా జ్యోతి):** వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ పుట్టినరోజు వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ములిగే నవీన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ వేడుకల్లో నక్క నవీన్ పాకాల వినయ్ గౌడ్ అజయ్ ప్రవీణ్ సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలు పట్టివేత

## -ముగ్గురికి రిమాండ్

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ సత్య పీరీల దర్గా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా ఇసుక లోడుతో లారీ సిరిసిల్ల వైపు నుంచి వస్తూ ఉండడంతో వారిని తనిఖీ చేయగా డ్రైవర్ తపాల మల్లేశం కొత్తపెల్లి మండలం ఎలగందుల గ్రామానికి అతనితోపాటు లారీ ఓనర అస్లాం ఖురేషి, దూల వెంకటేశులు అతని కారు టీఎస్ జీరో నైన్ ఈసీ4437 గలదాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. వీరు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్టు పోలీసులు తెలిపారు అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు



# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**రొంపికుంట పంచాయతీ కార్యదర్శి ను విధుల నుంచి తొలగింపు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్-29:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# హరీష్ రావుని పరామర్శించిన సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు.బుధవారం తన్నీరు హరీష్ రావును పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తన్నీరు సత్యనారాయణ మృతి చెందడం కుటుంబానికి ఎంతో లోటు అని అన్నారు. అనంతరం తన్నీరు సత్యనారాయణకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి , విద్యార్థి జెఎసి నాయకులు సూర రాము యాదవ్ , కరీంనగర్ జిల్లా ఫిల్టర్ బెడ్ యూనియన్ అధ్యక్షులు సాయి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**మానకొండూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి-భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు విశ్వసాయి- శివాని ల వివాహ వేడుకకు బుధవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, గాజుల స్వప్న, మానకొండుర్ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, సొల్లు అజయ్ వర్మ, బోల్ల శ్రీరాములు, ఆదిముల శ్రీనివాస్, లక్కర్సు శ్రీనివాస్, రంగు శ్రీనివాస్,తాల్లపెల్లి సంపత్ గౌడ్, చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**రాష్ట ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు**



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా, కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శాలువా, పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు., సంచాలకులు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఉద్యోగి అంకితభావం, క్రమశిక్షణ, కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సంబంధిత ఇబ్బందులు ఎదురైనపుడు తాను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (వరంగల్) జనరల్ పోరిక రాము, జిల్లా స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రంజిత చికిలే, డిప్యూటీ డైరెక్టర్ వేణు మాధవరెడ్డి సుచేత, జోయల్ త్రినాద్ దత్తు ఆడిట్ ఉద్యోగులు ముప్పిడి కిరణ్‌కుమార్, రాజేష్ భరద్వాజ్, ఏ.వి. రాజేశ్వరరావు, రామస్వామి, అల్లే శ్రీనివాస్, పవన్, వంశీ లక్ష్మీకాంతయ్య కృష్ణమోహన్ శంకర్ తదితరులు ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**-జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) అక్టోబర్ -29:** 2025-26 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకారవేతనాలనువెబ్ సైట్ లో డిసెంబర్ 31 , 2025 లోపు ఫ్రెష్, రెన్యువల్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# యువతకు కాంగ్రెస్ నేత న్యాత నవీన్ ప్రేరణజి

**వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు**



**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తన జన్మదినాన్ని ప్రత్యేకంగా చేసుకున్నారు. సాధారణంగా జన్మదినాన్ని స్నేహితులు, అభిమానులతో ఘనంగా జరుపుకుంటారు. కానీ న్యాత నవీన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులతోకలిసి వేడుకలు జరుపుకున్నారు. వృద్ధులకుభోజనం ఏర్పాటు చేసి, వారికి స్వయంగా వడ్డించి, వారిపై ఆప్యాయతను చూపించి, తన పుట్టినరోజును సార్థకంగా మార్చుకున్నారు.వృద్ధులపై గౌరవం, సేవా తత్వం, ప్రేమ సమాజానికి ఆదర్శప్రాయమైన విలువలుగా నవీన్ ఆలోచన విధానంయువతకు ప్రేరణగా నిలుస్తుంది. యూత్ కాంగ్రెస్ నాయకుడిగా మాత్రమే కాకుండా, మనసున్న మనిషిగా, సేవాస్పృహ కలిగిన యువ నాయకుడిగా ఆయన చూపిన ఈ ఉదారత నిజంగా అభినందనీయమైన దని, న్యాత నవీన్ సేవా మార్గం ఇలాగే కొనసాగాలని పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భారీ మెజార్టీతో గెలిపించండి

**- అర్బన్ బ్యాంకును అగ్రగామిగా నిలుపుతాం**

**-వెలిచాల రాజేందర్ రావులి**



**కరీంనగర్‌టౌన్,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** విశ్వాసంగా సేవలందించడమే ధ్యేయంగా మీ ముందుకు వచ్చిన మా పానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం కరీంనగర్ లోని లేక్ పోలీస్ స్టేషన్, మానేరు డ్యాం కట్టపై అర్బన్ బ్యాంకు అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకర్సు, మహిళలు సీనియర్ సిటిజన్స్, పలువురు ప్రతినిధులను కలిసి తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాకర్సు, స్విమ్మర్స్, క్రీడాకారులు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రాజేందర్ రావు ప్రత్యేకంగా మాట్లాడారు. అర్బన్ బ్యాంకును తెలంగాణ రాష్ట్రంలోనే స్మార్ట్ బ్యాంకుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జాతీయ బ్యాంకులకు దీటుగా అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని మెరుగైన సేవలు అందించేలా డిజిటలైజేషన్ హామీ ఇచ్చారు. ఖాతాదారులకు వెంట వెంటనే సేవలు అందేలా బ్యాంకును సంస్కరిస్తామని చెప్పారు. అర్బన్ బ్యాంక్ మెంబర్లు అప్రమత్తంగా ఉండి తమ ప్యానెల్ ను ఆదరించాలని రాజేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు, ఆకుల ఉదయ్ అనంతుల రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూనిటీ మార్చ్ ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలి

**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

**చొప్పదండి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీంనగర్ లో శుక్రవారం నిర్వహించే యూనిటీ మార్చ్ ప్రోగ్రాం ని విజయవంతం చేయాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ కోరారు. చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలోని 560 సంస్థానాలను ఒక జెండా కిందికి తెచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.యువతలో ఐక్యత స్ఫూర్తిని నింపే విధంగా పలు కార్యక్రమాలుగ్రామాల్లో నిర్వహించాలని అన్నారు.పటేల్జయంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో యువతలో ఐక్యత స్ఫూర్తిని నింపే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.భారతదేశ మొట్టమొదటి హెూం శాఖ మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ , నిజాం నియంతృత్వ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించినటువంటి గొప్ప నేత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య ,తాజా మాజీ ఎంపీటీసీ



తోట కోటేష్ ,తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బైరబోని కిట్టు గౌడ్, విలాసాగరం అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, ఎడ్ల సురేష్, గుండె వెంకటేష్ , కాదాసి అఖిల్, గాండ్ల వేణు, ఎడవల్లి రాజారాం ,కాయిత సాయి, రాపల్లి శ్రీనివాస్, తాళ్ల పెల్లి రవి, సింగ సాని నరేష్, మొగిలి శంకర్ ,తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తస్మాత్ జాగ్రత్త

- రోడ్డు నియమాలపై'ఏఎన్ పీ ఆర్' నిఘా- నిబంధనలు ఉల్లంఘిస్తే ' 'ఆటోమేటిక్ ఫొటోల క్లిక్'
- 5 ప్రధాన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు
- ఫోటో ఆధారాలతో యజమానులకుఈ-చలాన్ జారీ-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే
- 'ఐఎంఏ' కు ఎస్పీ కృతజ్ఞతలు



**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ, వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాహనదారులకు బిగ్ అలర్ట్ జారీ చేశారు. వేములవాడకుచెందిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సహకారంతో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాల ను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు, వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ (ఏ ఎన్ పీ ఆర్) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాలయజమానులకుఈ–చాలాన్జారీ చేయబడుతాయన్నారు. ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం, చోరీ వాహనాలను గుర్తించడం, అనుమానిత వాహనాలు గుర్తించడం, నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఐఎంఏ వారికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు రామ్మోహన్, రూరల్ ఎస్ఐ వెంకట్రాజం, ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి తోప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భేటీ

**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన



విషయం విదితమే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి సైతం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులపై ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

# 14 ఏళ్లుగా సాగుతున్న హరిత యజ్ఞం

**పర్యావరణ పరిరక్షణలో దుంపెన రమేష్ ఆదర్శం**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** "మొక్కలు నాటుదాం" ''పర్యావరణాన్ని కాపాడుదాం"...అనే నినాదాలు



ఆచరణలో పెడుతూ పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ ఎల్లారెడ్డిపేటలో మరోసారి ఆదర్శంగా నిలిచారు .బుధవారం రోజున ఆయన జామ, దానిమ్మ ,బాదము ,గన్నేరు ,మందార ,అల్లనేరేడు ,సత్యనారాయణ ,మైదాకు ,వంటి మొక్కలను పూల మొక్కలను పండ్ల మొక్కలను దాదాపు 510 మొక్కలను పంపిణీ చేశారు .పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2011 సంవత్సరం నుండి నిరంతరంగా మొక్కలు నాటి పెంచుతూ వస్తున్న దుంపెన రమేష్ ను నేటికీ దాదాపు 14 సంవత్సరాలుగా ఈ హరిత యజ్ఞాని కొనసాగిస్తున్న సామాజిక కార్యకర్తగా ,నారాయణపూర్ నుండి ప్రారంభించి మండలంలోని తొమ్మిది గ్రామాలను మొక్కల పంపిణీ చేశారు. రమేష్ సేవా భావానికి పలువు గ్రామస్తులు సామాజిక కార్యకర్తలు అభినందనలు తెలుపుతూ ఆయన పర్యావరణ పరిరక్షణలో ప్రేరణాత్మకంగా వ్యక్తిగా కొనియాడారు .పలువురు అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చొప్పదండి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం



మంగళపల్లిలో కర్షక సొసైటీ అధ్యక్షుడు వెల్మ ఏ వన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి, ఓరుగల శేఖర్, తిరుపతి, వెల్మ బాలకృష్ణారెడ్డి, మణిశంకర్ రెడ్డి, బడుగు లత, పెద్దెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ జయంతిని విజయవంతం చేయాలి

**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల కేంద్రంలో



అక్టోబర్ 31వ తేదీనఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ జయంతినిభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా బీజేపీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంకు వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్ళాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నం నర్సయ్య మెరుగు లక్ష్మణ్, జవ్వాజి రాజశేఖర్, సంపత్ బాలరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆదిరి శ్రీనివాస్ కృషితో ఎల్ఓసి మంజూరు

**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన



ఎండి జహీర్ ఖాన్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఎల్ఓసి మంజూరైంది.ఎండి జహీర్ ఖాన్అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేశారు. దీంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి, నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి, ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా సూచించారు. వెంటనే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా 2,50,000 లక్షలు వైద్య ఖర్చులకు మంజూరు చేపించారు. కాగా, ప్రభుత్వ విప్ సహకారంపై బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):** నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లకు సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు.కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.డిఈవో గంగాధర్,ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్**

**బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడించారు.ముందుగా తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక తుగ్లక్ పాలన నడుస్తుందని విద్యాశాఖని సీఎం తన దగ్గరనే పెట్టుకుని నియంత పాలన కొనసాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకై పోరాటంలో బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘాలను కలుపుకుని భవిష్యత్తులో ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, బండారపు అజయ్ కుమార్ గౌడ్ , శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ , శాతవాహన జాక్ నేత చెన్నమల్ల చైతన్య ,ఆరే రవి గౌడ్ , నియోజక వర్గ యూత్ అధ్యక్షులు గంగాధర చందు , నారదాసు వసంత్ ,వడ్లకొండ పరుశురామ్ , రవి తేజ మున్నా ,బండ వేణు యాదవ్ , ధీరజ్ , పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల తిరుపతి , ఒడ్నాల రాజు , ఆలేటి శ్రీరామ్ , సుమంత్ , ఓంకార్ , మణి దీప్ నాయుడు , దినేష్ , తరుణ్ , రావణ్ , కొమ్ము నరేష్ , వొళ్లాల శ్రీకాంత్ , అనిల్ , కౌశిక్ , సంపత్ , హరీష్ , శివ , అకిల్ , అంజి , ప్రశాంత్ , సురేష్ , శ్రీకాంత్ , అనిల్ , సుమంత్ , వినయ్ , శ్రీధర్ , తిరుపతి , జగదీష్ , కైఫ్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

- -15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):** పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్%ড% మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్%ড%మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు. పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఉదారత

**- బాధిత కుటుంబీకులకు సకాలంలో భోజన పంపిణీ**

**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థమరోమారు ఉదారత చాటుకుంది. అంబేద్కర్ నగర్ లో మరణించిన నేదురి రాజు అంత్యక్రియల అనంతరం, వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపిణీ చేయాలని సంబంధిత వ్యక్తులు ట్రస్ట్ నిర్వాహకురాలుతోట లహరిని సంప్రదించారు. స్పందించిన తోట లహరి, వెంటనే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపిణీ చేసింది. ఈ



సందర్భంగా తోట లహరి మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే వారికి సంబంధిత వెక్తులు గానీ, స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459 ను సంప్రదిస్తే, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని తెలిపింది.

# జీనేక్స్ సీడ్స్ క్షేత్ర ప్రదర్శన



**మంథని, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
మంథని డివిజన్ జీనేక్స్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ అన్నదాత ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ ఆధ్వర్యంలో బుధవారం తాడిచెర్ల గ్రామంలో క్షేత్ర ప్రదర్శన (ఫీల్డ్ విజిట్) నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రాగం రమేష్ పొలంలో జీనేక్స్ సీడ్స్ అయన్-2025 వడ్ల రకం పంటను పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొన్న జీనేక్స్ కంపెనీ ప్రతినిధులు పంట ఎదుగుదలను సమీక్షించారు. రైతు రాగం రమేష్ మాట్లాడుతూ మంథని అన్నదాత ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ వద్ద నుండి జీనేక్స్ అయన్-2025 విత్తనాలు తీసుకున్నానని పొలంలో ఎలాంటి తెగుళ్లు, రోగాలు, మోగి పురుగులు రాలేదని ప్రస్తుతం పంటను చూస్తే సుమారు 35 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే రాబోయే పంట సీజన్లో జీనేక్స్ సీడ్స్ రాజా వెరైటీ విత్తనాలను వాడతానని ఆయన చెప్పారు.

# పశు సంవర్ధక శాఖకు నిధులు విడుదల చేయాలి

**- ప్రభుత్వానికి సిబ్బంది విజ్ఞప్తి**

**వేములవాడ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
పశు సంవర్ధక శాఖకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఆ శాఖ సిబ్బంది కోరారు. ఈ సందర్భంగా చాలిచాలని జీతాలు, సరైన సమయంలో జీతాలు రాకపోవడం 1962 సిబ్బంది సమ్మె బాటకు సన్నద్ధం అయ్యారు. ఈ సందర్భంగావేములవాడ డివిజన్ కేంద్రంలో ఉద్యోగులు, సిబ్బంది బుధవారం పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులు విడుదల చేయకపోవడంతో కుటుంబ పోషణ రోజురోజుకు భారంగా మారుతుందని వాపోయారు. ప్రజా ప్రభుత్వంలోనైన తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకుంటే నిరాశ మిగిలిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది సమ్మె సైరన్ మోగించామని, దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాల సేవలు నిలిచిపోనున్నాయనితెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలందిస్తున్నాయని, 1962 సంచార వాహన సేవలో పశు వైద్యులు, సహాయకులు, డ్రైవర్లు సేవలందిస్తుండగా, సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలందిస్తున్నందుకు ప్రజల నుండి సిబ్బందికి అభినందనలు తప్ప, ప్రభుత్వం నుండి వేతనాలు మాత్రం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, 1962 మూగ జీవాల సేవలను పటిష్టంగా అమలుపరచి, క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలో మెరుపు సమ్మెకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారమవుతున్న సేవలు మాత్రం నిబద్ధత చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని కోరారు.




# రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో పారమిత పాఠశాల విద్యార్థిని ప్రతిభ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):**
స్థానిక పారమిత ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న చంద్రగిరి సస్య "సన్ షైన్ కల్చరల్ అకాడమీ" కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి "సోలో వెస్టర్న్" నృత్య పోటీలలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ కళాభారతి లో "సన్ షైన్ కల్చరల్ అకాడమి కరీంనగర్" వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి "సోలో వెస్టర్న్" నృత్య పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 60 బృందాలు పాల్గొనగా పారమిత ఉన్నత పాఠశాలలో 8 వతరగతి చదువుతున్న విద్యార్థిని చంద్రగిరి సస్య తమ అద్భుత ప్రదర్శన తో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఈ సందర్భంగా అద్భుత ప్రదర్శనచే తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్న చంద్రగిరి సస్యను పారమిత పాఠశాలల అధినేత డా? ఇ. ప్రసాదరావు డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి. యు.యం ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్ , సమన్వయకర్త శ్రీనాథ్, డ్యాన్స్ మాస్టర్ భీష్మరాజ్ లు అభినందించారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూపరిండెంట్ ఇంజనీర్ మేక రమేష్ బాబు**



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి):**
మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తతతో ఉండాలన్నారు. తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్లు, మీటర్లు, ప్లగ్లు లేదా వైర్లు తాకరాదన్నారు. ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్మన్కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్కి సమాచారమీవ్వాలని తెలిపారు. పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనియ్యకుండా దూరంగాఉండేటట్లుచూడాలన్నారు. పొలాల్లో లేదా బోర్వెల్ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్లు ఆన్/ఆఫ్ చేయవద్దన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి**

**-కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి**

**-ప్రాజెక్టులు, పరిసర ప్రాంతాల్లో అధికారులు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి**

**-ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి 29 అక్టోబర్ (ప్రజా జ్యోతి):**
తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు .వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్లవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ రూం అందుబాటులో కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అక్రమంగా భూమి సాగు చేస్తున్న వారిపై కేసు నమోదు

**-చందుర్తి ఎస్ఐ జె రమేష్**




**వేములవాడ, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వెళ్ళు ప్రధాన కాలువ కింద భూములు నష్టపోయి, పరిహారం పొంది కూడా అట్టి భూమిని అక్రమంగా సాగు చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్ఐ జె రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మల్యాల గ్రామ శివారులో సర్వేనెంబర్ 43,53,54, 84, 86ల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళు ్ళ ప్రధాన కాలువ క్రింద భూములు నష్టపోయి మల్యాల గ్రామానికి చెందిన మోత్కుపల్లి తిరుపతి, మోత్కుపల్లి గంగాధర్, దుర్గ కొమురయ్య, బుర్కా ఎల్లయ్య, పోతరాజు, రాజేందర్ లుపరిహారం పొందారని తెలిపారు. కానీ, అట్టి భూమిని అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్నారని, హద్దులు హద్దుల ప్రకారం ఉండాలనిపలుమార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో భూమిని సాగు చేస్తూ ప్రభుత్వానికి నష్టం కలిగించారని చందుర్తి మండల తహసీల్దార్ దరఖాస్తు ఇవ్వగా, నిందితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అరెస్ట్

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్29,ప్రజాజ్యోతి:** జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో నాలుగు ఇండ్లలో , మెట్పల్లి వైన్ షాప్ దగ్గర దొంగతనాలు చేసిన అంతరాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అనిల్ ను జగిత్యాల రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు,గత వారం ముగ్గురు దొంగలనుఅరెస్ట్ చేయగా, పోలీసులు పట్టుకునే క్రమంలో ప్రధాన నిందితుడు అనీల్ పారిపోయాడు, మహారాష్ట్రతోపాటు జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలోపలు చోరీలకు పాల్పడ్డట్లు డిఎస్పి రఘు చందర్ వెల్లడించారు,నిందితుడి నుంచి 24.50 గ్రాముల బంగారం, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు,అంతర్ రాష్ట్ర ముఠా నాయకున్ని అరెస్టులో కీలక పాత్ర వహించిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ , జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్, మెట్పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు, సత్తయ్య



కానిస్టేబుల్ .శ్రీనివాస్, మోహన్, రమేష్, శ్రీనివాస్, కిరణ్, విశాల్, ప్రణయ్, ఆంజనేయులు, సత్యనారాయణలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్ల సమస్యల పరిష్కారానికై కాల్ సెంటర్

**కలెక్టరేట్ లో కాల్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్29,ప్రజాజ్యోతి:** వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, సివిల్ సప్లై అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు మరియు సంబంధిత అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి భవిష్యత్

**పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు**

**విభిన్న రంగాల్లో సింగరేణి పురోగతి భేష్గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు**

**సింగరేణి సీఎండీ బలరామ్,మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ**



**గోదావరిఖని , అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) :** ప్రతి పనిలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు,అవినీతికి ఆస్కారం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణలను సంక్షిప్తంగా ప్రస్తావించారు.సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు.రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని,ఇప్పటికే కొన్ని దేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు.సింగరేణి ఇతర రాష్ట్రాలకు,విదేశాలకు విస్తరించడం హర్షనీయమన్నారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణినీ తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు.సింగరేణి తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని,రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్,థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని,కర్ణాటకలో బంగారం,రాగి అన్వేషణ జరుపుతోందని,బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను,గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లుఎల్వీసూర్యనారాయణ,కె.వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు,తిరుమల రావు,పలువురు అధికారులు శర్మను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న,జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్,అన్ని ఏరియాల జీఎంలు,కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# తడిసి ముద్దయిన వారి ధాన్యం

**-అన్నదాతకు తీవ్ర నష్టం**



**ధర్మారం,అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అన్నదాతకు తీవ్ర నష్టం వాటిల్లింది.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలకొరగడంతో లబోదిబో మంటున్నారు.వరి పంట కోతకు వచ్చినది. ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పంట నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది.పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులు వర్షాలు కురుస్తుండడంతో వరి ధాన్యం కుప్పలపై టార్పిన్ కవర్లు కప్పి ఉంచుకోవాలని,అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# అగ్రహారం డైరీ కేంద్రం నిర్వాహకం

**- వినియోగదారుడికి దూద్ పేడాలో బూజు ప్రత్యక్షం**




**వేములవాడ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ఉన్న కరీంనగర్ డైరీకేంద్రంలో నాణ్యత లోపం వినియోగదారులను ఆందోళన కలిగిస్తుంది.సిరిసిల్ల– వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీ విక్రయ కేంద్రంలో వినియోగదారుడు సంటి రాజేందర్ దూద్ పేడా కొనుగోలు చేయగా, అందులో బూజుతో కూడిన దూద్ పేడా ప్రత్యక్షం కావడంతో ఒక్కసారిగా ఖంగు తిన్నాడు. దీంతో దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని నిర్వాహకులను ప్రశ్నించగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వడంలో విముఖత వ్యక్తం చేశారని తెలిపాడు. ఆహార భద్రతా చట్టాలను తుంగలో తొక్కుతున్నప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నకరీంనగర్ డైరీ సంస్థపైఅధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు జింక శ్రీధర్, సోయాబ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

**చొప్పదండి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం కొలిమికుంటలో ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రు.18.40 లక్షల నిధులు మంజూరు చేయగా బుధవారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ,నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, ఆకుల సురేష్, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ముంచెత్తిన మెంథా ఆందోళనలో రైతులు..

### -కల్లల్లో ధాన్యం నేల వాలిన పంటలు రైతులకు తీవ్ర నష్టం



కొనరావుపేట: అక్టోబర్.29(ప్రజా జ్యోతి): ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంట మెంథా తుఫాను పాలు అయ్యేలా కనిపిస్తుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు కల్లాల్లోనే ధాన్యం ఆరబెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు కరీఫ్ వరి పంట కోతలు ప్రారంభమై దాదాపు 15 రోజులు గడుస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకున్న నాథుడే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు కోనరావుపేట మండలం లో నీ గ్రామాలలో గత మూడు రోజులుగా అక్కడక్కడ వర్షపు జల్లులు కురుస్తూనే ఉన్నాయి దీనితో వరి పంట కోసిన రైతన్నలకు కొనుగోలు సెంటర్లలో ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఇవ్వాల్సిన టార్పాలిన్ కవర్లు లేక వరి ధాన్యం నీట వాలుతూనే ఉన్నాయి మరోవైపు వరి పంట పొలాలు వర్షాలకు నేలపైన పడడంతో హార్వెస్టర్ల యజమానులు ఇదే అదునుగా చేసుకొని వరి పంటను ఫోర్ వీల్ యంత్రంతో కోయడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు రైతన్నల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకువచ్చిన ధాన్యం కుప్పలు కుప్పలుగా రైతులు ఆరబెట్టలేక నన ఇబ్బందులు పడుతున్నారూ ప్రభుత్వము కొనుగోలు సెంటర్లు గత వారం రోజుల నుండి ప్రజాప్రతినిధులు కొనుగోలను ప్రారంభించారని ప్రస్తుతం కొనుగోలు సెంటర్ల ప్రారంభం కొనసాగుతూనే ఉన్నది ఇప్పటివరకు మండలంలో ఎక్కడ కూడా వరి ధాన్యము తుకము వేసి ధాన్యాన్ని రవాణా చేసిన దాఖలాలు లేవని వరి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తుఖం వేసినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలు తగ్గేవి అని మెంథా తుఫాను ఉంటుందని రైతులకు సూచిస్తున్నప్పటికీ అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వేగవంతం చేయడం లేదని మెంథా తుఫాను ప్రభావం వల్ల వరి ధాన్యం యంత్రాల ద్వారా కోయాలో వద్దో అనే సందిగ్ధంలో రైతన్నలు కొట్టుమిట్టడుతున్నారు తుఫాను ప్రభావం ఉన్నందున వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి ప్రభుత్వం రైతన్నలను ఆదుకోవాలని కోరారు.

## ఏఐవైఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం



కరీంనగర్ టౌన్, అక్టోబర్ 29( ప్రజాజ్యోతి): అఖిలభారత యువజన విద్యార్థి సమైక్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ కన్వీనర్ కూడల.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సదర్ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా గోశాలలో గోమాతలను పూజించారు. ఈ కార్యక్రమానికి పురోహితులు శ్రీనివాస్ శర్మ . ప్రవీణ్ శర్మ . సంతోష్ శర్మ ల తో పాటు గోశాల ట్రస్టు నిర్వాహకులు చంద్రశేఖర్. శ్రీకాంత్, శ్రీమాన్, అఖిల భారత యువజన విద్యార్థి సమైక్య మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆనంద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి అండగా ఉండేది సిఐటియు నే

### కార్మిక వ్యతిరేక విధానాల పైన సమరశీల పోరాటాలు

### -సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు


ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్,29: దేశంలో కార్మిక వర్గానికి అండగా ఉండేది సిఐటియునేనని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలకు కార్మిక వర్గాన్ని సమయత్వం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పేర్కొన్నారు.జఫర్గడ్ మండల కేంద్రంలో సిఐటియు మండల 9వ మహాసభ కాట సుధాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చి ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతుందని మండి పాట కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేసి కార్మికులకు సామాజిక భద్రత చట్టం తేవాలని డిమాండ్ చేశారు నవంబర్ 7వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని ఈ జిల్లా మహాసభల్లో అన్ని రంగాలకు చెందిన కార్మికుల సమస్యలపై చర్చించనున్నట్లు వివరించారు.సిఐటియు జఫర్గడ్ మండల సమన్వయ కమిటీ కన్వీనర్ గా గుండెబోయిన రాజు మండల కమిటీ సభ్యులుగా కాట సుధాకర్ యాతం సమ్మయ్య నల్లతీగల శ్రీనివాస్ షేక్ మున్వర్ పాషా బైకాని రాజు బంగారు చిరంజీవి సాకి నర్సింగము సిరంశెట్టి రవి అంబటి యాదగిరి వేల్పుల రవి 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్..సంగెం మండలంలో దంచికొడుతున్న వర్షం

### -తిమ్మాపురం గ్రామంలో సిసి రోడ్లకు అండగా మట్టిపోయడంతో నిండిపోయినా ఇండ్లు

### -ఎన్ని సార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకోని అధికారులు

### -లబోధీభోమంటున్న గ్రామ ప్రజలు



సంగెం,అక్టోబర్29(ప్రజాజ్యోతి):మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలూ దంచికొడుతున్నాయి.సంగెం మండలంలోని గ్రామాలలో ఉదయం నుంచి వాన పడుతోంది.బలమైన ఈదురుగాలులకు పలు గ్రామాలలోచెట్లకొమ్మలు రిగిపోయాయి. తిమ్మాపురం గ్రామంలో సిసి రోడ్ల పై మట్టి అండగా పోయాడంతో పలు ఇండ్లు నిండిపోవడంతో స్థానిక ప్రజలు బయటికి వచ్చి గజగజ వణికిపోతున్నారు.ఇదే గ్రామానికి చెందిన ప్రజలు మట్టి తీయమని అధికారులకు మొర పెట్టుకున్న స్థానిక అధికారులు పట్టించుకున్న దాకలాలు లేవు.మొంథా తుఫాన్ ప్రభావం భారీ వర్షాలు పడడంతో గ్రామ ప్రజలు బయటికి వచ్చి భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి గ్రామ ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

## శీలం రాజ్ కుమార్ మృతితో ఎలాంటి సంబంధం లేదు

### -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): హమాలీలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని,శీలం రాజేశ్వరి-దేవేందర్ ల కుమారుడు రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ లోని శ్రీపాదకాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత సంవత్సర%శీ% శ్రీపాదకాలనీకి చెందిన హమాలిలకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకొని ఒకరి పై ఒకరు దాడులు చేసుకొని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారన్నారు. ఈ విషయంలో కొంత మంది పై కేసు నమోదు అయ్యిందని అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడం తో గత సంవత్సర%శీ% పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్బలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. చట్టంపై, పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని కోరారు.

## వరద ఉధృతికి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

### -5గురు ఉపాధ్యాయులకు తప్పిన పెను ప్రమాదం-ట్రాక్టర్ సహాయంతో కారును బయటకు తీసిన గ్రామస్తులు

### -ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు విద్యార్థులు



రాయపర్తి అక్టోబర్ 29 ప్రజా జ్యోతి: వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అనురాధ తోటి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలకు వెళ్ళగ మొంత తుఫాను కారణంగా వర్షాలు తీవ్రమూగ ఉండడంతో ప్రభుత్వం పాఠశాలలకు బుధవారం మధ్యాహ్నం సెలవును ప్రకటించడంతో ఆమెతనతో పని చేస్తున్న 5 గురు ఉపాధ్యాయులతో కలిసి వరంగల్ జిల్లా కేంద్రములో ఉన్న తమ ఇళ్లకు వెళు తుండగా మార్గమధ్యంలో బంధన పెల్లి కొత్తూరు మధ్యలో ఉండబడిన కల్వర్టు లోతుగా ఉండి వర్షపు నీరు ప్రవాహంతో ఉండగా ప్రమాదాన్ని గుర్తించని ఉపాధ్యాయుల కారు కల్వర్టు మీదుగా బయటకు వెళ్లడానికి ప్రయత్నించగా వర్షపు నీటి ఉధృతతో పంట పొలాల్లోకి కొట్టుకొని పోయింది. దీంతో గమనించిన విద్యార్థులు కేకలు వేయడంతో గ్రామస్తులు వెంటనే ప్రమాదస్థలికి చేరుకొని కారును ట్రాక్టర్ సహాయంతో బయటికి లాగారు. దీంతో ఉపాధ్యాయులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడం తో సురక్షితంగా బయటకు పడ్డారు. పెద్ద ప్రమాదం తప్పిందని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్తులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.